హైదరాబాదు-ఎడిషన్

HYDERABAD EDITION

ఉదయం * హైదరాబాదు * శని వారం * 19-7-1975

THE ANDHRAPATRIKA
Regd, H/HD-231

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం: 62
సంచిక: 108
పుటలు: 4
వెల: 25 పైసలు

ఉచితం

డ్రైనిక సమస్యలను, ధైర్యముగా, వివేకముగా పరిష్కరించుకొనుటకు, దేవుని ప్రేమ అనుగ్రహములను గురించి తెలిసికొనుటకు అందమైన ఉచిత మంగా లభ్యమయే పుస్తకాలు మీరు కావాలనుకుంటే మీ చిరునామా తెలుపుతూ మాకు వ్రాస్తే, పోస్టు ఖర్చులు కూడ మేమే భరించి మీకు పుస్తకాలు పంపుతాము. విన్. జాన్‌డేవిడ్, A.M.G.
పోస్టుబాక్స్—12, చిలకలూరిపేట.
A. M. G.

రష్యా మరియు యూరప్ దేశాలు పర్యటించి తిరిగి విచ్చేసిన—కోస్తా ఆంధ్ర కండసారీ ఫ్యాక్టరీల సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు శ్రీయుతులు
కె. ధర్మారావు, M. Com. LLB. &
యస్. కుటుంబరావు, M. Sc.,
గార్లకు మా హృదయ పూర్వక అభివందనములు.
సు స్వాగతము.
ఉభయ గోదావరి జిల్లాల కండసారీ ఫ్యాక్టరీల సంఘ ఆఫీస్ బేరర్స్ & మెంబర్లు.

అంతర్జాతీయ సహకారానికి చిహ్నంగా అంతరిక్షంలో అమెరికా-రష్యా వ్యోమగాముల అపూర్వ కరచాలనం



హూస్టన్, జూలై 18: విజ్ఞాన సాంకేతిక రంగాలలో మానవుడు సాధించిన ప్రగతికి ప్రతీకగా, ప్రకృతిపై ఆతని ఆధిపత్యానికి చిహ్నంగా అమెరికన్, రష్యన్ వ్యోమగాములు నిన్న రాత్రి అంతరిక్షంలో కరచాలనం చేసుకున్నారు.

అంతర్జాతీయ అవగాహనకు, అగ్ర రాజ్యాల కలయికకు నాంది అయిన రష్యన్ సోయుజ్, అమెరికన్ అపోలో వ్యోమనౌకల అనుసంధానం నిన్న జయప్రదంగా ముగిసింది.

రెండు నౌకలూ సంధించబడిన అనంతరం అమెరికన్ వ్యోమనౌక అపోలో సారథి థామస్ స్టాఫర్డ్, డోనాల్డ్ స్లేటన్ రెండు నౌకలనూ కలిపే మార్గంగుండా తేలుతూ రష్యన్ వ్యోమనౌక సోయుజలో ప్రవేశించారు.

ఉభయ దేశాల వ్యోమగాములూ సోయుజలో కూచుని కబుర్లు చెప్పుకున్నారు. ఒకరు తెచ్చిన సందేశాలను మరొకరు విన్నారు. అమెరికన్ బృందం అధ్యక్షుడు ఫోర్డునించి రష్యన్ బృందం సోవియట్ పార్టీ అధిపతి లియొనిడ్ బ్రెజ్నేవ్‌నుంచీ శుభాకాంక్షలు తీసుకు వచ్చారు.

చారిత్రాత్మకమైన ఈ అంతరిక్ష అనుసంధానం అనుకున్నదానికన్నా 6 నిముషాల ముందుగా పోర్చుగల్ తీరానికి 224 కిలోమీటర్ల ఎత్తున అట్లాంటిక్ మహాసముద్రంపైన జరిగింది.

రష్యన్ వ్యోమనౌక సారథి అలెక్సీ లియొనోవ్ లో అమెరికన్ నౌక సారథి సాఫర్డ్ కరచాలనం చేసినప్పుడు రష్యన్ భాషలో "మిమ్మల్ని కలుసుకున్నందుకు ఎంతో ఆనందంగా వుంది" అన్నాడు. ఆయన రష్యన్ వ్యోమగాములకు బహుమతులు అందజేశారు. అలాగే రష్యన్లు తాము తెచ్చిన బహుమతులను అమెరికన్ వ్యోమగాములకు ఇచ్చారు.

గగనవీథులలో జరిగిన ఈ అపూర్వ సమావేశాన్ని ప్రపంచం అంతా టెలివిజన్‌లో తిలకించింది. భారత కాలమానం ప్రకారం రాత్రి 1—49 కి ఉభయ నౌకల అనుసంధానం జరిగింది.

అమెరికన్ వ్యోమగామి వాన్స్‌బ్రాండ్ ముందు జాగ్రత్తకోసం అపోలోలోనే వుండిపోయాడు.

సోయుజలో అమెరికన్ వ్యోమగాము లిడ్డరితోపాటు రష్యన్ వ్యోమగాములు అలెక్సీ లియొనోవ్, వాలీ కుబసోవ్ 2 రోజుల పాటు ప్రయోగాలు జరుపనున్నారు. పరిచయాలూ, శుభాకాంక్షలూ పూర్తయినాక వెళ్ళి వచ్చిన కొందరు సెనెటర్లతో మాట్లాడుతూ అధ్యక్షుడు ఆ మాట అనగానే సెనెటర్ హ్యూబర్ట్ హంఫ్రీ "మీరు కాంగ్రెస్ కూడా అంత సాఫీగా నడిపితే బాగుంటుంది" అన్నారు.

"దాని గురించే ఆలోచిస్తున్నాం" అని ఫోర్డ్ హంఫ్రీకి సమాధానం చెప్పారు.

రెండు నౌకలూ అనుసంధించబడగానే సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధిపతి లియొనిడ్ బ్రెజ్నేవ్ ఉభయ దేశాల వ్యోమగాములూ "అంతరిక్షాన్ని అధిష్ఠించినవీరులు అని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ సందేశం, శ్రీ బ్రెజ్నేవ్ సందేశం వ్యోమనౌకకు ప్రసారం చేయబడినవి.

భూతలవాసులకి అంతరిక్షయాత్రాను భూతి కల్గించిన టి. వి. ప్రసారం

స్పేస్‌సెంటర్, హ్యూస్టన్ (టెక్సాస్), జూలై 18: అంతరిక్షంలో నేడిది యాత్రా దినం. గతరాత్రి అమెరికా వారి అపోలో, రష్యావారి సోయూజ్ అంతరిక్ష నౌకలు ఎలా అనుసంధానాయో ప్రపంచంలో టెలివిజన్ చూచేవారికి ప్రదర్శించి చూపారు.

టెలివిజన్ ద్వారా అంతరిక్షంలోని వింతలు విశేషాలను భూమండలం మీది వారికి యాత్ర చేయించి చూపినట్లుగా మంచి ఉత్సాహంగా సరదాగా ప్రదర్శించడమైతే జరిగింది గాని అప్పుడప్పుడు శబ్దం వికలం కావడం కొంత చికాకు కలిగించింది. అయితే బొమ్మలన్నీ చాలా బాగా కనిపించాయి.

మొదట సోవియట్ ఫ్లైట్ ఇంజనీరు వాలెరీ కుబసోవ్ తన కంట్రోలు పానల్ మీది పరికరాల అవసరాన్ని వర్ణనాత్మకంగా ఇంగ్లీషులో వివరించారు. తన కుటుంబం, నల్లసముద్ర తీరాన గల తన ఇంటి చిత్రాలు చూపించారు.

అంతరిక్షంలో బరువు లేని స్థితిలో నీరు ఎలా పంపిణీ చేయాలో ప్రదర్శించాడాయన. దానిని ఆయన వర్ణించే సమయంలో శబ్దం విఫలమై ఆయన మాటలు వినిపించలేదు. టెలివిజన్‌లో ఆయన హావభావాల ప్రదర్శనను చూచి ఎవరికి వారే వూహించుకోవాల్సి వచ్చింది.

మరో 15 నిమిషాలకు అమెరికన్ కెప్టెన్ తామస్ స్టాఫర్డు రష్యా భాషలో "ఆనర్సు" సంపాదించారు. మొదటిసారిగా మానవులను చంద్రునికి గొనిపోయిన అపోలో నౌక సోయూజ్ కంటే ఇరుకైనదని ఆయన చెప్పారు. అందులోని వివిధ పరికరాలను, కంప్యూటర్లను చూపించి వాటి ఉపయోగాలను టెలివిజన్ చూచేవారికి వివరించారు.

ఈలోగా ఇక్కడి భూతల కేంద్రం వారు గతరాత్రి సోయూజలో వత్తిడి శక్తి "సడల" డానికి కారణం వివరించారు. రాత్రి ఇందువల్ల దానిలోని వారు గంట ఆలస్యంగా నిద్రపోవాల్సి వచ్చింది. అయితే ఏం? ఉదయం మళ్ళీ పెందలాడే నిద్ర లేచారు.

వత్తిడి శక్తి సడలడమంటూ జరగలేదని అమెరికా, రష్యా దేశాల శాస్త్రజ్ఞులు అంగీకరించారు.

కృత్రిమ సూర్యగ్రహణానికి నేడే యత్నం

రేపటి అంతరిక్ష కార్యక్రమంలో మరో నూతన ప్రక్రియ జరగబోతోంది. పూర్తి సూర్యగ్రహణాన్ని కృత్రిమంగా కల్పిస్తారు.

రేపు ఈ రెండు నౌకలూ విడిపోయిన తర్వాత అపోలో సోయుజకు సూర్యునికి మధ్య, సోయుజకు 200 మీటర్ల దూరాన నిలుస్తుంది. కాస్మోనాట్సు అప్పుడు సూర్యుని చాయాచిత్రాలు తీస్తారు. ఇంతవరకు మనం చూడని, సూర్యునిలో సంభవించే జ్వాలల్ను, మంటలు, అవి అంతరిక్షంలో కొన్ని వందల కిలోమీటర్ల దూరం వ్యాపించడం ఈ చిత్రాల ద్వారా గ్రహించవచ్చు.



గురువారం సాయంత్రం గాంధిభవన్‌లో జరిగిన ప్రదేశ్ కాంగ్రెస్, మంత్రిమండలి సంయుక్త సమావేశంలో అఖిల భారత కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ అజీత్ ఝమాన్ ఉపన్యసించిన దృశ్యం.

రూ. 1 కోటితో టీచర్ల సంక్షేమనిధి ఏర్పాటు: మండలి కృష్ణారావు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూలై 18: రాష్ట్రంలో ఉపాధ్యాయ సంక్షేమనిధి కోటి రూపాయలు స్థీకరించాలని నిర్ణయించినట్లు, విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేటి ఉదయం ఇక్కడ సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

ప్రస్తుతం ఉపాధ్యాయ సంక్షేమనిధి రూ. 7.5 లక్షలుంటుంది. నిధిసంఘం సమావేశం ఇవాళ ఇక్కడ మంత్రి అధ్యక్షతన జరిగినప్పుడు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.

కూపన్ల విక్రయం, ప్రత్యేక రాఫిల్ నిర్వహణ, సినిమా ప్రదర్శనల ద్వారా ఈ నిధి సేకరించాలని సంకల్పించినట్లు శ్రీ కృష్ణారావు తెల్పారు. అనారోగ్యంతో బాధపడే ఉపాధ్యాయులకోసం ఈ నిధి వినియోగించబడుతుంది.

సెప్టెంబరు 5వ తేదీన ఉపాధ్యాయ దినోత్సవం భారీ ఎత్తున నిర్వహింపబడుతుందని, ఈ ఏడాది 500 మంది ఉపాధ్యాయులను సత్కరించనున్నట్లు మంత్రి తెల్పారు.

ఉర్దూ అకాడమీ

రాష్ట్రంలో ఉర్దూ అకాడమీ త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ కృష్ణారావు వెల్లడించారు. రాష్ట్రంలో ఉర్దూ వ్యాప్తి, భాషకు ప్రోత్సాహం యిచ్చేనిమిత్తం ఏర్పడిన సంఘం సమావేశం నిన్న తమ అధ్యక్షతన జరిగిందని, ఉర్దూ అకాడమి ఏర్పాటులో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు చేయవలసిందిగా ఆ సంఘం సిఫార్సుచేసిందని శ్రీ కృష్ణారావు తెల్పారు.

ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలోని ఉర్దూ అకాడమీల నియమ నిబంధనలు పరిశీలించిన పిదప, రాష్ట్రంలో ఉర్దూ అకాడమీ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన వివరించారు.

లోగడ ఏర్పాటైన ఉర్దూ గ్రంథాలయం తీరు తెన్నులు పరిశీలించి వాటి అవసరాన్ని సూచించవలసిందిగా శ్రీయుతులు ఎం చాంద్ రెడ్డి, హబీబుర్‌రహమాన్, ఆదిత్ అలీఖాన్ తన జరిగిందని, ఉర్దూ అకాడమి ఏర్పాటులో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు

ప్రధాని సహాయం

న్యూఢిల్లీ, జూలై 18: వరద బాధితులకు తక్షణ సహాయం కల్పించడానికి ప్రధాని ఉత్తరప్రదేశ్‌కు లక్ష రూపాయిలను, బీహారు, అస్సాంలకు తలా ఏభై వేల రూపాయిలను ఇచ్చారు ఈ మొత్తాన్ని ఆమె ప్రధాని జాతీయ సహాయనిధినుండి ఇచ్చారు.

ప్రత్తికి గిటుబాటుధర పథకం: నీటి తీరువా రేటు పెంపునకు సిఫార్సు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూలై 18: పొడుగుపింజ, ఎక్‌స్ట్రా పొడుగుపింజ రకాల ప్రత్తికి గిట్టుబాటు ధరల పథకాన్ని రూపొందించేందుకు అధికారుల సంఘాన్ని నియమించేందుకు ప్రత్తి పండించే రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం నిర్ణయించింది.

ఈ సంఘం ఈ రెండు రకాల ప్రత్తి ఉత్పత్తి, మార్కెటింగ్‌కు సంబంధించిన వివరాలన్నీ సేకరిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సమావేశానంతరం విలేఖరులతో మాట్లాడుతూ, భారత ప్రత్తి సంస్థ ప్రత్తి కొనుగోలు కార్యక్రమానికి యితోధికంగా వరపతిని సమకూర్చి, ఆ సంస్థను పటిష్టం చేయాలని సమావేశం అభిప్రాయపడిందన్నారు.

గుత్తాధికార పద్ధతిన ప్రత్తి పథకాన్ని యితర రాష్ట్రాలకు విస్తరింప చేయాలని మహారాష్ట్ర ప్రతినిధులు సూచించారని, అయితే దేశంలో ఒకే మాదిరి పద్ధతిన ప్రత్తి సేకరణ, మార్కెటింగ్‌లను భారత ప్రత్తి సంస్థ మాత్రమే చేబట్టగలదన్న అభిప్రాయాన్ని ఆంధ్రప్రదేశ్ వెల్లడించిందని ఆయన చెప్పారు.

ప్రత్తికి న్యాయమైన ధరలు లభించేట్లు చూచేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని, నూలు వస్త్రాల ధరలు పెరగకుండా చూడాలని యీ సమావేశం సూచించింది.

ఈ లక్ష్యసాధనకు దళారీలకు లాభాలు లేకుండా చేయాలని, అందుకుగాను కొన్ని చర్యలు తీసుకోవాలని సమావేశం నిర్ణయించింది.

"మంత్రికన్నా ఎక్కువ జీతాలు వస్తున్నా ఉద్యోగాలు ఎక్కడో తెలిసే, బాబుల్ను, ఈ వెధవాఫీసరు పని మానేసి దాన్లోనే ఎలాబలా చేర్తాను!"

ముఖ్యమంత్రి ఢిల్లీ ప్రయాణం

హైదరాబాదు, జూలై 18: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవాళ ఉదయం విమానంలో ఢిల్లీ వెళ్లారు. మళ్లీ 21 కి తిరిగివస్తారు.

ఉద్యోగుల డి. ఎ. సమస్య

సీనియర్ మంత్రులతో ప్రధాని సంప్రతింపులు

న్యూఢిల్లీ, జూలై 18: కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చెల్లించవలసిన డి.ఎ. సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు తమ సీనియర్ సహచరులతో సంప్రతింపులు జరిపారు.

ప్రస్తుతము యీ సమస్యపై, ప్రభుత్వం—ఉద్యోగుల మధ్య సంప్రతింపులు జరుగుతున్నవి.

ఇది యిలా వుండగా, ఆదాయపుపన్ను మినహాయింపు పరిమితి మొత్తాన్ని రు. 6 వేల నుండి రు. 8 వేలకు పెంచుతూ ప్రధాని చేసిన ప్రకటన అమలులోకి వచ్చేట్లు చేసే బిల్లు యీనెల 21 నుండి ప్రారంభమయ్యే పార్లమెంటు సమావేశం ముందుకు వస్తుందని తెలుస్తున్నది.

న్యూయార్కు కాటన్

న్యూయార్క్, జూలై 18:—	
క్లోసింగు	48.26
క్లోజింగు	48.30

అస్వస్థ పరిశ్రమల స్వాధీనం: రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం

న్యూఢిల్లీ, జూలై 18: ఆంధ్రప్రదేశ్‌లో అస్వస్థ పరిశ్రమలను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించింది. ఈ విషయాన్ని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య నేడిక్కడ పత్రికలవారికి తెలియచేశారు.

తాము, పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనా రెడ్డి, ఉభయశాఖల అధికారులు హైదరాబాద్‌లో సమావేశమై ఈ నిర్ణయం చేసినట్లు యన అన్నారు.

ముడిపదార్థాలు దుర్వినియోగం కాకుండా చూచేందుకుగాను, దేశంలోగాని విదేశాల నుంచి దిగుమతి ద్వారా గాని లభ్యమయ్యే అరుదైన ముడిపదార్థాల కోటాలు కల పరిశ్రమల వారిని వారు తయారు చేసే వస్తువులను ప్రభుత్వం చెప్పిన సంస్థకు పూర్తిగానో కొంత భాగమో ప్రభుత్వం నిర్ణయించిన ధరకు అందించాల్సి ఉంటుందని నిబంధన విధించాలని తాము భావించామన్నారు.

రు 1 లక్ష కాజేసిన బోగస్ కంపెనీ యజమాని అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూలై 18: డబ్బు పొదుపు చేసుకోదలచిన బీదలను, ఉద్యోగాల కోసం తహతహలాడే నిరుద్యోగులను ఒక కంపెనీ స్థాపించి మోసగిస్తున్న ఒక వ్యక్తిని నగర పోలీసులు నేడు అరెస్టు చేశారు. ఈ మహారాష్ట్రుడు ప్రజలను సుమారు లక్ష రూపాయిల మేరకు మోసగించినట్లు తెలియవచ్చింది.

అతనిని 10వ నగర మేజిస్ట్రేటు ముందు హాజరు పరచగా, ఈ విషయమై దర్యాప్తు పూర్తి అయ్యే వరకు అతనిని పోలీసు నిర్బంధంలో ఉంచమని ఆదేశం ఉత్తరువు చేశారు.

పోలీసు కథనం ఇలా ఉంది: అశోక్‌పటేల్ అనే ఈ వ్యక్తి 1974 లో ఉద్గిర్ నుంచి ఇక్కడికి వచ్చి రోజూ ప్రజల నుంచి 10 పైసల నుంచి రూపాయి వరకు వసూలు చేసే పొదుపు పథకం ఒకదానిని "స్టాక్ హోమ్ సేవింగ్సు" అనే కంపెనీ పేర ప్రారంభించాడు. పొదుపు చేయదలచిన వ్యక్తికి ఒకకార్డు ఇచ్చి రోజూ అతని ఇంటి వద్దే ఆ సొమ్ము వసూలు చేసి అందులో నమోదు చేస్తారు. 220 రోజుల తర్వాత కంపెనీ స్కీముకు 10 శాతం మినహాయించి మిగతా మొత్తాన్ని దానిని ఇచ్చినవారు పొందవచ్చు.

ఇందుకుగాను నిందితుడు జంటనగరాలలో 27 బ్రాంచీలు ప్రారంభించి, 400 మంది ఉద్యోగులను నియమించాడు. వారిని డివిజనల్ మేనేజర్లని, డెవలప్‌మెంటు అధికారులని, ఫీల్డు ఇన్‌స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, కేన్వాసర్లు అని నర్మీకరించాడు. నింబలి అడ్డలోని ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజరు, ఆఫీసు సూపరింటెండెంటు, అకౌంటెంటు, కేషియరులను నియమించాడు.

ఇంతవరకు ప్రజల నుంచి డిపాజిట్ల క్రింద రు. 50 వేలు ఉద్యోగుల సెక్యూరిటీ డిపాజిట్ల క్రింద 35 నుంచి 45 వేల దాకా నిందితుడు వసూలు చేశాడు.

వ్యాసరాజమఠాధిపతికి కోర్టు తాఖీదు

తిరుమల, జూలై 18: వ్యాసరాజ మఠాధిపతి శాంతరాజ కల్యాణమంటపం ఆవిష్కరించడానికి రేపు తిరుమల వస్తున్నారు.

ఈ సందర్భంగా మఠాధిపతి వేంకటేశ్వర స్వామి పాదాలను తాకి పూజ చెయ్యడానికి తిరుమల తిరుపతి దేవస్థానం ప్రత్యేక అనుమతి ఇచ్చింది.

వేంకటేశ్వరస్వామి విగ్రహం పాదాలుతాకి పూజ చెయ్యడానికి అభ్యంతరం తెలియచేస్తూ ఆలయ అర్చకులు కోర్టుకువెళ్లారు. జిల్లా మునసబు కోర్టువారు మఠాధిపతి స్వామివారి పాదాలను తాకరాదని ఉత్తరువు చేశారు. స్వ. వి.)

సవరణ

నిన్న "ఏరువుల ధరల తగ్గింపు" శీర్షిక క్రింద ప్రచురించిన సొమ్తాలు, అదివరకటి ధరల నూద తగ్గించిన మొత్తాలుగా గమనించవలెను.

శుభాకాంక్షలు
శ్రీ కె. ధర్మారావుగారు, M.Com. LL.B.
వారి నెలరోజుల పర్యటన దిగ్విజయముగా ముగించుకొని స్వదేశమునకు తిరిగివస్తున్న సందర్భములో వారి కివే మా శుభాకాంక్షలు.
ఇట్లు,
ఓలిక్స్ పిక్చర్స్, విజయవాడ—3.
రమా ఫిలిమ్స్, విజయవాడ—3
ఇస్పీస్ లక్ష్మి: రాజమండ్రి, శ్రీదేవి (వి.సి) ఒంగోలు
శ్రీనివాస: (డిలక్స్) ఒంగోలు, శ్రీరామ్: ఒంగోలు.

శుభాకాంక్షలు
మా ప్రియతమ నాయకుడు
మా సంఘ అధ్యక్షుడు
శ్రీ కె. ధర్మారావు
M. Com., L.Lb.
గారు ఇస్కస్ ఆధ్వర్యమున నవంబరు నెల రోజులపాటు సోవియట్ యూనియన్, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, జెకోస్లోవేకియా, పశ్చిమ జర్మనీ, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లాండు, ఇరాన్ దేశములలో పర్యటించి స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భమున మా హృదయ పూర్వక శుభాకాంక్షలు.
1. పశ్చిమ గోదావరిజిల్లా రైసు మిల్లర్స్ అసోసియేషన్, తాడేపల్లిగూడెం
2. ప. గోదావరి, తూ. గోదావరి జిల్లాల ఖండసారి షుగర్ మిల్స్ అసోసియేషన్, తాడేపల్లిగూడెం

శుభాకాంక్షలు
ఆంధ్రప్రదేశ్ "ఇస్కస్" ఆధ్వర్యమున సోవియట్ యూనియన్, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్, పోలెండ్, జెకోస్లోవేకియా, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు, ఇటలీ, ఇంగ్లాండు, ఇరాన్ దేశాలలో 18—6—75 నుండి 15—7—75 వరకు పర్యటించి, స్వదేశమునకు తిరిగివచ్చిన సందర్భములో
శ్రీ కె. ధర్మారావు, M.Com. Ll.B. గారికివే మా శుభాకాంక్షలు
శ్రీ ధైర్యలక్ష్మి రైస్ మిల్, ఆకివీడు
శ్రీ సీతారామ రైస్ మిల్, ఆకివీడు
నవీన్ క్రిస్టల్ ఖండసారి సుగర్ మిల్స్, చేబ్రోలు, W. G. Dt.
అప్పర్ గోదావరి ఖండసారి సుగర్ మిల్స్, వేగేశ్వరపురం, W. G. Dt.
శ్రీ వెంకటేశ్వర సుగర్ మిల్స్, వెంకటాపురం, W. G. Dt.
డామెరి కన్‌సర్న్స్ దాల్ & ఆయిల్ మిల్స్, విజయవాడ
అప్పర సినిమా హౌస్ (A. C.) విజయవాడ
శ్రీనివాస ఎన్జిలిటర్సు, విజయవాడ
శ్రీ విజయలక్ష్మి రైస్ మిల్, ఆకివీడు
అప్పర థియేటర్, ఆకివీడు

వజ్రనషోయామ్
ఆకర్షణీయమైన రంగులలో
ఆధునిక డిజైనులు గల అనేక
నూతన వస్త్రములకై దయచేయండి!
అన్ని మిల్లు వస్త్రములు
మిల్లు ధరలకే లభించును.
PHONE: 73595 RESI: 77904.
కాళేశ్వర రావు రోడ్, విజయవాడ 520002

శుభాకాంక్షలు
శ్రీ కె. ధర్మారావుగారు
ఎం.కాం., ఎల్ ఎల్ బి
వారి నెల రోజుల పర్యటన దిగ్విజయముగా ముగించుకుని, స్వదేశమునకు తిరిగి వచ్చు శుభసందర్భమున వారికివే మా శుభాకాంక్షలు.
ఇట్లు,
బందరు రైస్ మిల్లర్స్ అసోసియేషన్
అధ్యక్షులు మరియు సభ్యులు

ఊరుపేరు తెలియనివాణ్ణి ప్రేమించింది. అడ్డుపడేవాడికి జీవితాన్నే త్యజించాక పట్టుపట్టేకొండో పెళ్లిపీటలదాకా వచ్చిన తన బ్రమరు బాటంతా అడ్డుతొలగిపోయి తన పడుచుగుండెజోళ్ళ ఎవరుపిచ్చి గలరు? వేదనాజ్వాలలనుంచి రక్షించుకుని తన జీవితాన్ని ఎలా చక్కబెట్టుకుందో
చూడండి!
కంబైన్డ్ మూవీస్
చీకటి వెలుగులు
కథ-దర్శకత్వం: కె. ఎస్. ప్రకాశరావు

గంటల పంచాంగం

శ్రీ రాక్షస సం. ఆషాఢశుద్ధ ఏకాదశి 1975 జూలై 19 శనివారం. శుద్ధ ఏకాదశి సా. 9—21, అనూరాధ సా 1—34 వర్జ్యం సా. 7—18 ల 8—56 కు.

1975 జూలై 20. ఆదివారం. శుద్ధద్వాదశి సా. 9—10, జ్యేష్ఠ సా. 2—10, వర్జ్యం రా. 10—29 ల 12—09 కు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
సరవర యప్రియము తన మనంబునకగు దా
నొరుంకక నవి సేయుకుమీ
పరాయణము పరమ ధర్మపథముల వెల్కన్.
(మహా భారతము)

శ్రీ రాక్షస సం. ఆషాఢ శుద్ధ ఏకాదశి * శనివారం.

పెట్టుబడి ఖర్చులు

ద్రవ్యోల్బణం ఫలితంగా పెట్టుబడిఖర్చులు పెరిగిపోతూ వచ్చాయన్న విషయం రహస్యం ఏమీకాదు. అభివృద్ధికోసం కృషి జరుగుతున్న దేశాలలో ఇటువంటి పెరుగుదలలు నిటువంటి కష్టాలకి దారితీస్తాయో కూడా అందరికీ తెలుసు. ఈ కష్టాలని కొంత వరకైనా తగ్గించుకోవాలంటే ఈ ధరలు ఏవిధంగా పెరిగాయో తెలుసుకొనటం అవసరం. భారతదేశంలో ఈ రకం అనుశీలన అంతగా జరుగుతున్నట్లు తోచదు. కాని ఇటీవలే వెలువడిన కొంత సమాచారాన్ని బట్టి కొంత వూహించటానికి అవకాశం కలుగుతోంది. పెట్టుబడి ఖర్చులు యంత్ర సామాగ్రి విషయంలోనే ఎక్కువగా అధికం కావటం ఎవరికీ ఆశ్చర్యం కలిగించదు. ఉదాహరణకి సంవత్సరానికి ఐదు లక్షల మోటారుకారు టైర్లు, ట్యూబులు తయారు చేసే కర్మాగారం పెట్టుబడి 1972లో సుమారు 21 కోట్ల రూపాయిలైతే ఇప్పుడు ఆ అంకె 28కోట్ల రూపాయలకి మారిపోయింది. 1972లో రోజుకి 1500 టన్నుల యూరియా, 900 టన్నుల అమ్మోనియా తయారు చేసే ఎరువుల కర్మాగారం మీద 104 కోట్ల రూపాయల పెట్టుబడి కావలసివస్తే నేడు దాని మీద రు. 155 కోట్ల పెట్టుబడి అవసరం అవుతోంది. సిమెంటు విషయంలో సంవత్సరానికి నాలుగులక్షల టన్నులు తయారుచేసే కర్మాగారం మీద అయ్యే మొత్తం 20 కోట్ల రూపాయల నుంచి 28 కోట్ల రూపాయలకి పెరిగింది. చక్కెర ఫాక్టరీల మీద పెట్టుబడులు రెండు రెట్లకన్నా అధికంగానే ఎక్కువైనవి. ప్రస్తుతం రోజుకి పన్నెండు వందల ఏభై టన్నుల చక్కెర ఫాక్టరీకోసం ఏడుకోట్ల ఏభైలక్షల రూపాయలు పెట్టుబడి చెయ్యవలసి వస్తుంది. పెట్టుబడి ఖర్చులు ఈ విధంగా పెరిగిపోతూ వుంటే కొత్తగా మూలధనం పుట్టటం తగ్గుతోందని వేరే చెప్పనవసరం లేదు. అభివృద్ధి కోసం కృషి చేసేవారికి ఇది ఆందోళనకరంగా వుంటుంది. ప్రభుత్వంవారు కూడా దీని విషయమై ఎక్కువ శ్రద్ధ తీసుకున్నట్లు తెలుస్తుంది. కొన్ని రకాల ముడరాలు ఇచ్చి పెట్టుబడిని పెంచవచ్చునని కొందరు అనుకుంటున్నారట. రాజకీయాల అవసరాలనిబట్టి విధానాలు తయారైనప్పుడు సంస్కరణలు కష్టం అవుతాయి.

కార్మికులకు మరింత సహాయం చేయడానికి సత్వర చర్యలు

న్యూఢిల్లీ, జూలై 18 : కార్మికులకు సహాయం చేయడానికొరకు వివిధ చట్టాలను సవరించేందుకు అత్యవసర చర్యలను కార్మిక శాఖ తీసుకున్నదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. ఎ. రఘునాథరెడ్డి చెప్పారు.

గురువారం నాడు తమ మంత్రిత్వ శాఖ పార్లమెంటు సంప్రతింపుల సంఘం సమావేశంలో మాట్లాడుతూ ఉద్యోగుల ప్రభుత్వ బీమా చట్టం, కార్మికుల నష్ట పరిహార చట్టం, కనీస వేతనాలచట్టం మొదలైన వాటిలో కొన్నిటికి ఇంతకుముందే సవరణలు ప్రతిపాదించడం జరిగిందని, మరి కొన్నిటి విషయంలో ప్రభుత్వం పరిశీలన జరుపుతోందని ఆయన చెప్పారు

సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమీషనర్ సంస్థలో పనిని వికేంద్రీకరించాలన్న ఆలోచన కూడా వున్నదని అలా జరిగినప్పుడు కార్మికులు తమకు రావలసిన మొత్తాలను తిరిగి తీసుకోవడానికి ఎక్కువ దూరం వెళ్ళ నక్కర లేదని ఆయన చెప్పారు.

సంస్థల యాజమాన్యంలో కార్మికులు కూడా పాల్గొనే అవకాశం కల్పించే విషయం మాట్లాడుతూ ఈ సందర్భంగా తమ మంత్రిత్వశాఖ అనేక ప్రతిపాదనలు పరిశీలిస్తోందని ఆయన చెప్పారు. యాజమాన్య సంస్థల ప్రతినిధులతోను, కార్మిక సంఘాలతోనూ తాము చర్చలు జరిపామని రాష్ట్ర కార్మిక మంత్రులను కలుసుకున్నప్పుడు వారితో గూడా చర్చలు జరుపనున్నామని ఆయన చెప్పారు.

యాజమాన్యంలో ఆ సంస్థలలో పని చేయని కార్మిక నాయకులుగాక అక్కడ పనిచేసే కార్మిక నాయకులే పాల్గొనాలని కొందరు ప్రతినిధులు సూచించినట్లు అధికార ప్రకటన ఒకటి తెలుపుతోంది.

మార్కెట్ ధరలు

బంగారం-వెండి ధరలు

హైదరాబాద్, జూలై 18 :—

బంగారం తులం రూ.	615—00
వెండి 1 కిలోగ్రాం	1200—00
10 గ్రాములు	12—25

బొంబాయి, కలకత్తాలలో

బొంబాయిలో ఈ రోజు నోపెనింగ్ ధరలు కట్లా వున్నాయి :

స్టాండర్డ్ బంగారం (రెడి) రూ.	537.00
వెండి (రెడి) రూ.	1217
కలకత్తా,—వెండి రూ.	1195

హైదరాబాద్ నూనెగింజల మార్కెట్

హైదరాబాద్, జూలై 18 : నూనెగింజల మార్కెట్టులో ఈ ఉదయం క్లోజింగ్ ధరలు ఇటా ఉన్నాయి :

ఆవనపచు గింజలు	రు. 155—00
" నూనె	రు. 33 00
" పీట్టు	రు 42—00
వేరుశనగ గింజలు	రు. 250—00
" నూనె	రు. 68—0(
" పీట్టు	రు. 63—00

బొంబాయి నూనెగింజల మార్కెట్

బొంబాయి, జూలై 18 :—

ఆముదం గింజలు (జూలై)	—
" (సెప్టెం)	174—25
అవిశ గింజలు (జూలై)	—
" (సెప్టెం)	236—00
మిరియం (జూలై)	1265—00
" సెప్టెం	1250—00

యూనిట్ ట్రస్ట్

బొంబాయి. జూలై 18 : యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ల ధరలు జూలై 31 వరకు బలా నిర్ణయించబడినవి. అమ్మకం రూ.10—25. కొనుగోళ్లు ఈ నెలలేవు.

సాంగ్లి పసుపు మార్కెట్

సాంగ్లి, జూలై 17 : ఫార్వర్డ్ మార్కెట్ రేట్లు (100 కి. గ్రా. కి ఇట్టా వున్నాయి

అక్టోబర్ నోపెనింగ్	రు. 317—75
అత్యధికం	రు. 318—50
అతి తక్కువ	రు. 315—75
క్లోజింగ్	రు. 318—00
లేత కొమ్ములు	రు. 295—00

బాలెట్ పత్రాల తనిఖీ ఉత్తర్వు

సుప్రీంకోర్టు తీర్పు

న్యూఢిల్లీ, జూలై 18 : ఒక ఎన్నికలో అక్రమాలు జరిగాయని విశ్వసించదగు ఆధారం వుందని బుజువైన సందర్భాలలో మాత్రమే బ్యాలట్‌పత్రాల తనిఖీని ఉత్తర్వు చేయాలని మామూలుపద్ధతిలో చేయరాదని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది.

బ్యాలట్‌పత్రాల తనిఖీద్వారా సాక్ష్యంకొరకు వేటాడే అవకాశాన్ని పిటీషనర్‌కు కలిగించరాదని కోర్టువారు అభిప్రాయపడ్డారు.

కాంగ్రెస్ అభ్యర్థి శ్రీమతి సుశీలాదీక్షిత్ (ఎం, ఎల్. ఎ.) ఎన్నికకు సవాలు చేస్తూ వచ్చిన అపీలును కొట్టివేస్తూ ముగ్గురు న్యాయమూర్తులుగల ధర్మాసనం సర్వసంతత సందర్భంలో ఎన్నికల అక్రమాలు జరిగినట్లు బుజువుకాలేదని అభిప్రాయపడ్డారు.

మెడికల్ ప్రాక్టీషనర్ల రిజిస్ట్రేషన్ పరీక్షాఫలితాలు

హైదరాబాదు, జులై 18: 1975 మే జూన్ నెలల్లో బోర్డ్ ఆఫ్ ఇండియన్ మెడిసిన్ (తెలంగాణా), హైదరాబాదు వారు నిర్వహించిన 'రిజిస్ట్రేషన్ ఆఫ్ మెడికల్ ప్రాక్టీషనర్స్' (ఆయుర్వేద, యునాని, హోమియోపతి, నేచురోపతి) పరీక్షా ఫలితాలు.

ఆయుర్వేద

4 5 7 13 22 25 29 33
35 41 43 57 58 70 71
85 95 97 99 113 31 35
43 53 57 58 62 73 78
84 86 93 97 202 08 09
12 21 23 25 26 31 41
44 45 53 55 63 66 72
77 78 89 95 98 306 11
39 44 47 48 51 53 63
68 70 73 79 80 88 420
25 28 30 31 32 33 35
36 37 38 40 41 42 43
44 48 50 52 54 55 57
59 61 64 66 68 72 73
74 75 76 77 78 79 81
82 85 88 90 94 95 97 99
503 06 08 09 10 11 17
18 19 22 24 26 28 29
30 31 32 34 36 38 41
43 44 47 51 52 53 54
55 56 58 59 60 64 66
70 71 72 73 74 75 77
78 81 82 83 84 85 86
87 89 90 91 92 93 94
96 97 98 600 01 02 03
04 05 07 08 09 10 12
15 17 18 19 21 22 23
24 25 28 29 30 32 35 36
39 42 43 46 52 59 66
70 71 72 73 76 83 94
97 99 702 04 07 09 10
14 15 18 19 21 22 23
25 27 28 29 33 35 37 38
39 41 45 46 47 48 50
51 54 55 60 68 69 70 74
77 78 80 82 86 90 97
804 05 06 10 13 32 36
37 38 39 45 50 52 53
61 62 77 78 79 84 85 88
92 96 97 902 03 05 08
13 15 20 29 30 37 39
48 50 62 63 64 65 66 77
78 81 85 90 96 97 99
1000 01 03 09 10 14 16
17 19 20 25 26 28 32
36 42 45 46 49 53 54
61 64 70 72 73 74 76 79
80 81 83 89 90 91 98
1101 11 15 18 21 23 24
26 27 29 30 31 32 33 34
36 37 41 42 43 45 46
47 49 51 52 57 59 62
63 64 70 73 75 77 87
88 90 92 97 99 1200 01
08 10 11 13 21 23 24 27
28 29 34 37 40 41 53
56 58 59 60 65 66 67
68 70 71 72 73 74 80
84 89 90 91 92 93 94 96
97 98 99 1302 04 07 08
15 18 20 21 24 29 33
34 37 38 43 45 46 57
59 64 66 68 69 71 73
75 76 77 79 83 88 90
96 97 1402 17 18 22 25
28 30 33 44 45 51 55
56 57 58 61 67 71 76 77
78 81 82 85 86 87 89 90
92 95 97 99 1508 12 13
14 15 17 20 21 26 27
29 32 34 35 36 37 41
42 45 46 47 48 49 51
52 54 56 58 61 62 63
64 65 66 70 72 73 75
77 78 79 85 86 87 88
1593 95 97 1601 07 09
11 17 20 29 48 51 53 61
77 85 90 96 98 1703 06
07 11 12 17 20 22 44
53 66 79 1804 08 17 30
32 36 39 50 60 61 64
66 74 79 82 88 98 99
1900 06 11 12 13 16 17
18 21 23 30 1931.

ఆయుర్వేద (వివిధ వ్యాధులలో)

6 34 268 307 313 314
422 515 669 695 1117
98 203 04 12 14 20
31 39 42 49 54 325 341
571 583 884 904 905.

యూనాని

6 8 9 10 11 12 14 16
17 20 21 22 24 25 26 27
28 31 33 34 35 39 41 42
43 45 48 52 54 57 58 59
60 61 62 63 76 78 81 82
88 92 93 95 100 02 03
04 05 06 07 08 09 10 11
15 16 17 18 19 21 22
24 25 26 27 28 40 45
47 50 51 53 55 61 67
73 81 87 89 90 92 94
97 200 03 04 08 11 16
20 24 25 26 31 32 41
48 56 58 68 72 75 76 78
79 81 82 85 87 90 91 92
94 96 304 05 06 08 12
16 25 37 40 435 47 50
59 60 66 68 70 71 73 75
76 79 80 83 84 85 86
89 94 95 402 06 10 12
14 19 20 21 22 24 25
26 27 29 30 31 32 33 34
35 36 37 38 40 42 43
46 51 52 53 59 60 63 65
66 67 68 69 70 73 74
76 78 80 82 83 85 86
87 88 90 91 93 94 96
98 503 04 07 09 13 17
19 20 21 26 31 32 35
40 44 46 48 49 50 55
57 60 61 62 66 67 70
78 82 84 85 86 91 92
93 96 98 600 05 06 07
09 12 16 17 20 21 24 28
31 33 35 36 37 38 39 40
41 42 43 44 45 46 47
48 49 50 51 59 61 62
63 65 68 71 72 74 75
76 77 79 82 83 84 86
87 88 90 95 97 700 04
09 10 12 13 21 23 24 26
27 29 31 34 35 38 39
41 43 44 47 48 49 50 51
62 66 73 84 85 87 90 98
801 06 08 10 15 23 27
30 31 35 36 37 41 44
45 46 51 53 54 55 61
62 64 65 67 68 70 71 74
76 77 78 79 80 81 83 85
87 88 89 90 91 92 93
94 95 96 97 98 900 01
05 08 09 11 12 15 18
19 20 24 29 30 31 33 35
42 49 50 54 58 59 61
62 69 73 76 83 85 88 91
96 99 1003 15 17 18 20
24 31 35 36 37 38 43
45 51 52 54 55 57 59
60 68 71 73 75 78 81
83 84 92 93 99 1101 02
03 05 08 10 12 18 26 28
29 31 34 36 38 39 47
49 50 55 56 58 60 64
68 75 79 81 82 83 84 86
87 89 92 94 95 96 1201
02 06 07 10 11 12 14 15
16 17 18 19 20 22
27 29 31 33 36 38 41 46
52 59 61 62 63 67 68 69
70 75 77 84 93 94 95 96
97 1302 11 13 17 24 30
31 33 37 39 40 43 50 53
55 59 67 69 72 77 79 81
93 96 98 99 1400 39 46
48 51 52 58 67 69 78 80
92 94 1500 01 07 09 10
11 13 14 15 17 21 28 29
32 33 34 35 39 41 46 47
51 52 60 62 63 68 70 72
74 75 76 78 79 82 87 88
93 94 95 98 99 1600 01
08 14 19 20 21 25 26 27
29 31 32 33 36 37 38 42
46 47 48 51 58 59 62 63
64 65 66 68 69 70 73 76
82 84 85 86 87 88 89 92
97 1705 06 15 17 18 31
36 38 41 57 58 65 66 68
71 72 73 74 75 76 77 78
79 80 81 83 84 86.

విత్‌హెల్ట్

233 298.

యూనాని (వివిధ వ్యాధులలో)

129 132 135 174 176
334 355 361 472 803 809
818 902 907 1573 1782.

హోమియోపతి

1 7 9 13 25 30 31 34
42 43 44 46 48 49 50 52
53 55 58 60 64 66 70 71
78 87 90 91 101 09 16
21 23 25 32 35 55 56 66
79 80 87 89 96 98 216
17 45 47 49 50 65 74.

నాచురోపతి

1 6 8 9 10 13 16 17
18.

పొట్టికథట

చిరంజీవి కావాలన్న ఆశ...

షిర్ హువాంగ్ టీ క్రీ. పూ. మూడవ శతాబ్దంలో చైనా చక్రవర్తి అయ్యాడు. ఇతను తన తండ్రిని హింసపెట్టి ఆత్మహత్య చేసుకునేట్టు చేశాడు. చైనా ఉత్తరం వంపుగా పెద గోడ కట్టాడు. పేద రైతులకి భూములు ఇచ్చాడు. సాహిత్యం అక్కర్లేదు, విజ్ఞానం కావాలనేవాడు.

ఒకసారి ఇతను తన రాజ్యంలోని పుస్తకాలన్నిటినీ నాశనం చెయ్యాలని ఆజ్ఞాపించాడు. (పాత చరిత్రని ఉదాహరించి నర్తనానాన్ని తక్కువగా చూసే అవకాశం వున్నకాలంతో నాశనం అవుతుందన్న నమ్మకంతో) పుస్తకాలు దాచుకున్నవారికి మరణశిక్ష వేయించాడు. తనే దేవుడినని చెప్పుకునేవాడు. రహస్యమయిన గదులలో నిద్రపోయేవాడు.

తన ముసలి తనంలో షిర్ చక్రవర్తి మందులు వుచ్చుకుని చిరంజీవి అవటానికి ప్రయత్నించాడు. చివరికి అతను మరణించినప్పుడు అతని శవాన్ని రహస్యంగా రాజధానికి తీసుకు వచ్చారు—నాసనని కప్పి వుచ్చటానికి కుళ్ళుతున్న చేపలబళ్ళతోబాటు తీసుకు వచ్చారు. షిర్‌తోబాటు నాలుగు వందల కన్యలని సజీవంగా పాతిపెట్టారు. అతని కొడుకు తండ్రి లేడన్న సంతోషంలో షిర్ సమాధి మీద ఎంతో ధనం వెచ్చించాడు. కాని, అతని శవపేటిక ఎక్కడుందో తెలియకుండా ఉండటానికి దానిని మోసుకునివచ్చిన పనివారిని కూడా సజీవంగా ఖననం చేశారు.

మాడూరి సమస్య

ఫుట్‌కేనర్ కొరత

(10 రు. బహుమతి పొందిన లేఖ)

పదిహేడు జనభా కల మా వూరిలో ఒక లైబ్రరీ కూడా లేదు.

కంది కృష్ణమూర్తి, ఫుట్‌కేనర్ గ్రామం, హైదరాబాదుతూర్పు తాలూకా, హై. జి.

నీటి సమస్య

పది పూళ్లకి కూడలి అయిన మా వూరికి తక్కిన అన్ని సౌకర్యాలు ఉన్నా నీటి సౌకర్యంలేదు.

కె. యస్. ఆర్. కె. పరమహంస, యస్. సి. హెచ్. బి. రోడ్, భీమడోలు, పి. కో. 534425.

నారాయణరెడ్డి పేట

పోస్టు సమస్య

మావూరు నెల్లూరికి 5 కి. మీ. ల దూరంలో మాత్రమే ఉంది. బ్రాంచి పోస్టాఫీసు ఉందికాని టపాకట్టి వారానికి రెండు సార్లు వస్తుంది. కార్డులు, కవరులు దొరకవు.

యస్. వి. రమణ మూర్తి శ్రీ రాజరాజేశ్వరీ పీఠం, నారాయణ రెడ్డి పేట పోస్టు, వయా ఇందుకూరు పేట. నె. జి.

లేఖలు

ఎస్.ఎస్.సి. పరీక్ష

ఆర్యా! ఈ సంవత్సరం ఎస్. ఎస్.సి. పరీక్షలో చాలా మంది విద్యార్థుల ఫలితములు చాలాతక్కువగా వచ్చినవి. (ఇంటర్ మీడియెటుకు గత సంవత్సరము 14 మార్కులు (గేసుగా కలిపిరి) కాని ఎస్.ఎస్.సి.వారికి 10మార్కులు కలిపిరి. ఈసంవత్సరము కనీసము 13మార్కులు కలుపవలసినదిగా కోరుచున్నాము.

ఈ విషయములో శ్రద్ధ వహించవలసినదిగా ప్రార్థన.

కె. అశోక్‌కుమార్, 15—8—408, నీల్కానా, హైదరాబాదు—500012

వెంటనే అమలుపరచాలి

అయా, గత ఏప్రిల్‌లో గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు గారు ఉదార పెన్షన్ నియమములను ఎయిడెడ్ కాలేజీ ఉపాధ్యాయులకు కూడా వర్తింపజేసెదమని శాసనమండలిలో ప్రకటించియున్నారు. ఆ ప్రకటన మేరకు గౌరవనీయులైన విద్యాశాఖ మంత్రి శ్రీకృష్ణారావు గారు విద్యాశాఖ ద్వారా ఉత్తర్వును డి. 11—4—1975న తేదీన జారీచేసియున్నారు, ఇట్టి ఉదారమైన చర్యను తీసుకొని నందులకు ముఖ్యమంత్రిగారికి విద్యాశాఖ మంత్రిగారికి ఎయిడెడ్ కాలేజ ఉపాధ్యాయుల తరఫున హృదయ పూర్వకమైన కృతజ్ఞతను తెలియ జేయుచున్నాము.

పై ఉత్తరువు అందుకు సంబంధించిన ప్రభుత్వ శాఖలకు, జిల్లా విద్యాశాఖాధికారులకు పంపబడినది.కాని ఆఉత్తరువు కొన్ని ఎయిడెడ్ కాలేజీలకు ఇంతవరకు అందనట్లు తెలియుచున్నది. ఆ ఉత్తరువులో "ఉపాధ్యాయుల ప్రావిడెంటు ఫండు నియమములకు" సవరణలు వేరుగా జారీ చేయబడునని చెప్ప బడినది. కాని ఆ సవరణలు ఇంతవరకూ జారీ అయినట్లు లేదు.

ఆ ప్రభుత్వ ఉత్తరువును వెంటనే అన్ని ఎయిడెడ్ కాలేజీలకు పంపి, ఉపాధ్యాయ ప్రావిడెంటు ఫండు నియమములకు సవరణలు త్వరలో జారీచేసింది. 1—4—1973 తరువాత పదవీ విరమణ చేసిన యిడెడ్ కాలేజీ ఉపాధ్యాయులకు త్వరలో పెన్షన్ మంజూరు ఆగుటకు అవసరమైన చర్యలు తీసుకోవలసినదిగా ముఖ్యమంత్రిగారిని, విద్యాశాఖమంత్రిగారిని కోరుచున్నాను.

నంద్యాల,
9—7—1975.

చావలి కోటేశ్వరరావు, రిటైర్డ్ హిందీ లెక్చరర్.

అడ్రసు :—
చావలి కోటేశ్వరరావు, ఎం. ఏ.
హిందీ లెక్చరర్.
శ్రీప్రేమ్‌చంద్‌హిందీప్రేమీ మండలి
16—63, రాజాకుంట వీధి.
నంద్యాల, పోస్టు, కర్నూలు జిల్లా.

కేశవగిరి ప్రయాణికుల ఇబ్బందులు

ఆర్యా, కేశవగిరి (చంద్రాయణగుట్ట) నగరంలోని ముఖ్యమైన ప్రాంతాలలో ఒకటి. ఇక్కడ రక్షణ మంత్రిత్వ శాఖ సంబంధించిన కర్మాగారాలు, సెంట్రల్ రిజర్వు పోలీసు కాంపు ఇంకా అనేకఆయిలు మిల్లులు వున్నాయి. అంతేకాక ఇక్కడికి దగ్గరలో వున్న హుడీస్‌నగర్ (ముబుముస్లిమ్ యూత్రాస్థలంగాని ఇచటోద్దు) ప్రయాణికుల షెడ్డు గాదుకదా చెట్టూ, పుట్టా అయినా లేవు. ప్రయాణికులంతా ఎండవానలలో అనుభవించవలసినదే. ఇంత ప్రముఖమైన చోట ఒక చిన్న షెల్టర్ నిర్మించాలన్న మంచి ఆలోచన మన ఆర్. టి. సి. వారికి కాని లేక నగర పాలక వర్గానికి గాని లేకుండుట శోచనీయం.

పి. శంకరరావు, సి. సి. డబ్ల్యు. డి. సి. ఆర్. పి. ఎస్. కాంపస్, హైదరాబాద్—500005.

నక్షత్రఫలం

19-7-1975 శనివారం

శ్రీ సం. 1897 ఆషాఢ మాసం 28

* మేషం : కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగు తుంది.

* వృషభం : రావలసినడబ్బు అందుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది.

* మిథునం : సాటివారితో వాద ప్రతివాదాలు తగవు. ఆడంబరంకోసం వ్యయం జరుగు తుంది.

* కర్కాటకం : విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

* సింహం: స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. బంధువులకు సహాయం చేస్తారు.

* కన్య : సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. ప్రయాణం ద్వారా కార్యసాధన చేయగలరు.

* తుల : ప్రయోజనకరగల పరిచయాలు యేర్పడతాయి. మానస విషయాలను తెలుసుకొంటారు.

* వృశ్చికం : ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

* ధనుస్సు : వృత్తిలో శ్రమ కలుగుతుంది. మీ ప్రయత్నాలకు ఆటంకాలు రాగలవు.

* మకరం : ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది.

* కుంభం : సజ్జన సాంగత్యం లభిస్తుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

* మీనం : వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

--మహేష్.

కాలకాండం

యామిజాల పద్మనాభస్వామి

40 వ సర్గ

తతోభిత్వా మహీం సర్వాం
కృత్వాపి ప్రదక్షిణం
సహితా స్నాగరా స్సర్వే
పీతరం వాక్య మబ్రువన్ 7

ఆ ధ్వనిని వాళ్లు లక్ష్యపెట్టలేదు. భూమిని పూర్తిగా భేదించారు. చుట్టూ తిరిగారు. ఎక్కడా గుర్రం కనిపించలేదు. అందరూ తండ్రి దగ్గరకు వెళ్ళియిలా అన్నారు.

పరిక్రాంతా మహీసర్వా
సత్వవంతశ్చ సూదితాః
దేవదానవ రక్షాంసి
పిశాచోరగ కిన్నరాః 8
నచ పశ్యామ మహేశ్వాం
అశ్వహర్తార మేవచ
కిం కరిష్యామ భద్రంతే
బుద్ధిర్భవతు నిర్వాతామ్ 9

శుభమగుగాక! మీ శాసనం అనుసరించి భూమినంతటినీ త్రవ్వి చూశాము. కంటపడిన దేవదానవాదులను యమునింటికి పంపాము. గుర్రంగాని, గుర్రపు దొంగగాని కంటపడలేదు. ఇకపైన ఏమి చెయ్యాలో ఆలోచించవలసింది.—

లేషాం తద్వచనం శ్రుత్వా
పుత్రాణాం రాజసత్తమః
సమస్య రజ్జుపీద్యాక్యం
సగరో రఘునందన! 10

రఘురామా! ఇంతపని చేశాము, గుర్రం సమాచారము తెలియు లేదని కొడుకులన్నది విన్నాడు. దయా ధర్మపరుడైన రాజవరుడైనా స్వకార్య విచ్ఛేదం చింతించి కోపముతో మండిపడి ఇలా అన్నాడు.

భూయశ్చఖనత భద్రంవో
నిర్భిద్య వసుధాతలం
అశ్వహర్తార మాసాద్య
కృతార్థాశ్చ నివర్తత 11

వెళ్ళండి. మళ్ళీ భూమిని తవ్వండి. భూమిని కుణ్ణంగా భేదించండి. గుర్రపు దొంగను పట్టుకుని తిరిగి రండి. మీరు ఈ మాట పని సాధించి మరి రండి. (శుభమస్తు)

(తెలియుదని ఉర్వ చేతులలో ఛాకూడదని సెచ్చరిక గ్రహించాలి.)

నిశమ్యవచన మహాసాద్య
సగరస్య సుపుత్రాణః
పప్రచ్ఛ పత్ర సంప్రాప్తి
రసాతల సుభీద్రవన్ 12

అన్నివిధాలా అలుకు వహన నీయుడైన తండ్రి శాసనాన్ననుసరించి అరవై వేల మంది కొడుకులూ పెనుదిగిరిగి ధరణి తలాన్ని భేదించిన ద్వారాన పాతాళానికి వెళ్ళారు.

(సశేషం)

భారత ప్రభుత్వము

డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, బెంగుళూరు

సీనియర్ పర్చేజి ఆఫీసర్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, బెంగుళూరు క్రింద తెలిపిన తేదీలలో సాయంత్రం 3 గంటలవరకు టెండర్లను కోరుచున్నారు. టెండరు అదే రోజు సాయంత్రం 4 గంటలకు తెరువబడును. ప్రతిదాని ఎదురుగా సుమారు ఖరీదు చూపబడినది.

1. టెండరు నెం. 2/6—(17)—101/75 పి డి (హెచ్) ఎలిటిస్ గ్లిక్‌కోల్— రు. 1,80,000.
2. టెండరు నెం. 2/1—(129)—102/75—పి డి (హెచ్)—బ్యాటరీ స్విచ్ ట్రిప్పింగ్ యూనిట్లు 30 వి. మరియు 110 వి.— రు. 53,000

గమనిక:— మొదటి ఐటము శ్రీహరికోట వద్ద మరియు రెండవ ఐటము తుంబా, త్రివేంద్రంవద్ద కావలసి యున్నవి.

నిర్ణయింపబడిన తేదీలు: మొదటి మరియు రెండవ ఐటములకు వరుసగా 26—8—75 మరియు 27—8—75లు నిర్ణయింపబడిన తేదీలు.

శనివారాలు తప్ప మిగతా రోజుల్లో ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 1 గంట వరకు: మొదటి ఐటముకు రు. 25 లు, రెండవ ఐటముకు రు. 20 లు చెల్లించి,అకౌంట్స్ ఆఫీసర్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, జవహర్లాల్ నెహ్రూ, 2, రేసిడెన్సీరోడ్, బెంగుళూరు—560025 వారి వద్ద టెండరు డాక్యుమెంటు లభ్యమగును. టెండరు ఖరీదును ద్రవ్యరూపంగానీ లేక మనియార్డరుద్వారా గాని చెల్లింపవచ్చును. ఎటువంటి కారణములు తెలుపక కనిష్ఠ టెండరును లేక ఏదైనా టెండర్లలో పాక్షికంగా లేక పూర్తిగా అంగీకరించు లేక నిరాకరించు అధికారం ఈ అధికారికి గలదు. davp 643(39)/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎంప్లాయిమెంటు & ట్రెయినింగ్ డిపార్టుమెంటు

ఐ. టి. ఐ. (ఇండస్ట్రియల్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్)లో ప్రవేశము.

ఐ. టి. ఐ. లలో ప్రవేశముల విషయమై జారీ చేయబడిన యీ ఆఫీసు నోటిఫికేషన్‌కు దరిమిలా, రాష్ట్రమందలి వివిధ ఐ.టి.ఐ.లలో ప్రవేశము పొందగోరు అభ్యర్థులనుండి దరఖాస్తులు అందుకొనబడు ఆఖరు తేది 26—7—1975 వరకు పొడిగింపబడినదని యీ ప్రకటనద్వారా తెలియపర్చడమైనది.

వి. ఎస్. వి. చలపతి,
ఫార్ డైరెక్టర్

DIPR No. 856/Advt/75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులశాఖ, నీటిపారుదలశాఖ
నెల్లూరు సర్కిల్ — నెల్లూరు.

చిట్ టెండరు నోటీసు

నెం. 10/1974—75 కు సవరణ

పనిపేరు:—కడప జిల్లా, రాజంపేట తాలూకా, మహారాజపురం గ్రామమువద్ద గొట్టిమానికోనకు అడ్డముగా ఒక కొత్త చెరువును నిర్మించుట. పై కనుపరచిన పనికి టెండరు తేది వగైరాలు ఈ క్రింద విశదీకరించిన విధముగా వాయిదా వేయడమైనది.

1. టెండరు తేది 22—9—75
2. టెండరు దరఖాస్తులుతీసుకొనుటకు ఆఖరు తేది 19—9—75
3. ఏ దినమునుండి టెండరు షెడ్యూళ్లు యిచ్చునది 15—9—75

(సం) బి. వి. రెడ్డి,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి.డబ్ల్యు. డి., నెల్లూరు సర్కిల్—నెల్లూరు.

భారత ప్రభుత్వము

5½ శాతం ఋణము 1982 జారీ విలువ రు. 99—40 శాతం 26జూలై 1982న సమానమైన మొత్తమునకు తిరిగి యివ్వబడును 6 శాతం ఋణము, 1993 జారీ విలువ రు. 98—50 శాతం 26 జూలై 1993 న సమాన మొత్తమునకు తిరిగి యివ్వబడును. 6½ శాతం ఋణం 2003 జారీ విలువ రు. 100 శాతం 26 జూలై 2003న సమాన మొత్తమునకు తిరిగి యివ్వబడును.

పై ఋణాలకన్నింటికి ఒకే పర్యాయము చందాలను రు. 400కోట్లు మొత్తము పరిమితికి లోబడి (సుమారు) స్వీకరించబడును. చందాలు (1) లాభము / చెక్కు రూపములో లేదా (2) 4½శాతం 1975 ఋణం సమాన మొత్తమునకు బదలాయింపు అంగీకరించ బడును. ప్రకటించిన మొత్తమునకు మించి 10 శాతంమొత్తాన్ని ఉంచుకొనేందుకు ప్రభుత్వము హక్కులో కలిగి యున్నది.

మరియు పై చెప్పిన 10 శాతము అధికంగా వుంచుకునే మొత్తానికి కూడా మించి వచ్చినప్పుడు నగదు చందాలలో పాక్షికముగా స్వీకరించి, మిగతా మొత్తమును వీలైనంత త్వరలో వాపసు ఇవ్వబడును. 1975 సంవత్సరమునకు 4½ శాతం, ఋణము, సెక్యూరిటీలపై వడ్డిని 25 జూలై 1975 వరకు కొత్త సెక్యూరిటీలు జారీ చేసేవరకు సంవత్సరమునకు 4½ శాతంచొప్పున మాత్రమే వడ్డీ చెల్లింపబడును.

3. ఈ ఋణములపై వడ్డీలను ప్రతి అర్ధ సంవత్సరమునకు 25జనవరి మరియు 26 జూలై తేదీలలో చెల్లింపబడును. ఇప్పుడు జారీచేస్తున్న ఋణాలపై మరియ

భారత జాతీయ పురావస్తువులు

పురావస్తువులు భద్రపరుచుటలో డిప్లొమా దారితీసే ఒక సంవత్సర ఉచిత శిక్షణా తరగతులలో ప్రవేశములకు దరఖాస్తులు కోరబడుచున్నవి ఈ శిక్షణ 1—11—1975 వ తేదీనుండి ప్రారంభింపబడును. అభ్యర్థులు ఢిల్లీలో లేదా మరియు నివాస వసతులకు తమ సొంత ఏర్పాట్లుచేసుకొనవలెను. యోగ్యత పట్టభద్రులై అభ్యర్థులకు నెలకు రు. 150 లు చొప్పున రెండు స్కాలర్‌షిప్‌లు ఇవ్వబడును.

అర్హత: గుర్తింపబడిన విశ్వవిద్యాలయంనుండి హిస్టరీలో కనీసం సెకండ్ క్లాస్‌మాస్టర్ డిగ్రీ లేక మోడరన్ ఇండియన్ హిస్టరీలో దానికి సమానమైన అప్లయిడ్ పేపరు: 1600 సం. పూర్వం. దరఖాస్తుపత్రములు ఈ శాఖనుండి పొందవచ్చును. సంతకాలు చేసిన సర్టిఫికేట్లు, డిగ్రీ & మార్కులు షీట్లు, వగైరా నకళ్లతో పూర్తిచేసిన దరఖాస్తులు డైరెక్టర్ ఆఫ్ ఆర్కివ్స్, నేషనల్ ఆర్కివ్స్ ఆఫ్ ఇండియా, జనపథ్, న్యూఢిల్లీ—110001 వారికి 23—8—75 తేదీకి చేరవలెను. davp 511(34)/75

Grams: 'COMARK' Phone: PMBX 41746

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లి॥ 5-2-68, జాంబాగ్, హైదరాబాద్-500001

Rc. No. Sales/75-76 Dt. 5th July 1975

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమందు & ఇతర రాష్ట్రములనుండి కిలోమీటరు పద్ధతిపై పరిచదార, బియ్యం, ఎరువులు, సిమెంటు, ధాన్యపుచిట్టు & ఇనుప సామాగ్రి వగైరా కె. ఎం.విశాఖపట్నానికి రిజిష్టరైన రాష్ట్రాంతరవాణాకంట్రాక్టర్లనుండి క్రింది సంతకందారునివే 25.8.75 తేదీ సా. 3 గం.వరకు సీలువేసిన టెండర్లు కోరడమైనవి.

టెండరుపత్రములు ఏ. పి. స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, 5—2—68, జాంబాగ్, హైదరాబాద—500001 వారి కార్యాలయం నుండి ఒక్కొక్క టెండరుకు రు. 15 లు చెల్లించి పొందవచ్చును.

